నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 27, డిసెంబర్ 2022 | 16 పేజీలు





## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ






### ఉపాధి పథకం అమలులో..

# కొత్త నిబంధనలు

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. 2023, జనవరి 1 నుండి ఈ నిబంధనలు అమలులోకి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లైవ్ లొకేషన్ నుండే యాప్‌లో పనుల వివరాలు, ఉపాధి కూలీల హాజరు శాతం అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకం కింద చేపట్టే అన్ని రకాల పనులకు ఈ యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది.

**జనవరి 1 నుండి అమలుకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు**

**కూలీల హాజరు, పనుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు**

**ప్రభాతవార్తప్రతినిధి, నల్లగొండ :** ఇంటర్ విద్యార్థుల కోసం పదుల సంఖ్యలో ప్రైవేటు కళాశాలలు వెలిసాయి. ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థుల సంఖ్య పెంచుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రతిఏటా కళాశాల అధ్యాపకులను పదవ తరగతి పరీక్షలు రాసిన తర్వాత విద్యార్థుల ఇంటికి వెళ్లి తమ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోండి అని అభ్యర్థిస్తున్నారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులను మీకు స్కాలర్షిప్ వస్తుంది. మీరు ఫీజు చెల్లించనవసరం లేదని చెప్తున్నారు. కళాశాలలో అడ్మిషన్ తీసుకోమని మొదట చెప్తున్నారు. స్కాలర్షిప్ రాకపోయేసరికి తల్లిదండ్రుల ను ఫీజులు చెల్లించమని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారు.

# ఫీజులం






## మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



## పేదల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

## ఉపాధి పథక అమలులో కొత్త నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఎంతగానో ప్రయోజనం కలిగిస్తుంది. సంవత్సరంలో వంద రోజులు పని దొరకడంతో కొంత మేరకు ఉపశమనం కలుగుతుంది. వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ప్రస్తుతం యంత్రాలను విరివిగా వాడుతున్నారు. దీంతో ఎంతో మంది కూలీలు ఉపాధి కోల్పోయి బతుకుదెరువు నిమిత్తం పట్టణ, నగర ప్రాంతాలకు వలస పోతున్నారు. వలసలను నివారించేందుకు గాను యుపిఎ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా అమలు చేసింది. 2005, ఆగస్టు 25న అప్పటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేశారు. భారత గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పర్యవేక్షిస్తూ అమలు చేస్తుంది. గ్రామాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి పనులు కల్పించేం దుకు పురుషులు, మహిళలు కూడా పథకాన్ని వినియోగించుకునేలా అమలు చేస్తుంది. శ్రామికశక్తిలో మూడింట ఒక వంతు మహిళలు ఈ పనుల్లో పాల్గొంటున్నారు. ధరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అధికారులు జాబ్ కార్డులను జారీ చేస్తున్నారు. వెంటనే కూలీలు బ్యాంకుల్లో ఖాతాలు తెరుస్తున్నారు. పనులు చేసిన కూలీలకు వేతనాలు నేరుగా ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఈ పథకం కింద నీటి కాలువల తవ్వకాలు, కరువు నివారణ చర్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, వరదల నివారణ, అడవుల పెంపకం, మొక్కలు నాటడం, చెరువుల్లో మట్టి తొలగించడం, నీటి కాలువలు తవ్వడం తదితర పనులను చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. 2023, జనవరి 1 నుండి ఈ నిబంధనలు అమలులోకి వచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నేషనల్ మొబైల్ మానిటరింగ్ యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లైవ్ లొకేషన్ నుండే యా ప్‌లో పనుల వివరాలు, ఉపాధి కూలీల హాజరు శాతం అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకం కింద చేపట్టే అన్ని రకాల పనులకు ఈ యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల మ్యాన్యువల్ హాజరును ఇక నుండి పరిగణనలోకి తీసుకోరు. లైవ్ లొకేషన్ మొబైల్ యాప్ ద్వారానే పనుల వివరాలను, హాజరు శాతాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. క్యాటిల్ షెడ్స్, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగు దొడ్ల తదితర వ్యక్తిగత పనులకు మాత్రం ఈ నిబంధనలు వర్తించవు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో వ్యక్తిగత ప్రయోజన పనులకు మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. వచ్చే జనవరి 1 నుండి నిబంధనల మేరకు పకడ్బందీగా పథకాన్ని అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా 20 మందికి పైగా కూలీలు పనిచేసే ప్రాంతాల్లో మాత్రమే కొత్త నిబంధనలను కొంత మేరకు అమలు చేశారు. జనవరి 1 నుండి మాత్రం కొత్త నిబంధనలు మాత్రం ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఎంత మంది కూలీలు పనులకు హాజరైనా వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా మారుమూల గ్రామాల్లో మొబైల్స్ సిగ్నల్స్ సరిగా ఉండకపోవడంతో ఉపాధి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ శాతం గ్రామాల్లో ఈ పనులు చేపడుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో క్షేత్ర స్థాయిలో ఉపాధి సిబ్బంది మొబైల్ నెట్‌వర్క్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు లొకేషన్ నుండే కూలీల హాజరు, పనుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి.

## రామయ్య సేవలో దూదిమెట్ల బాలరాజుయాదవ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. దూదిమెట్ల బాలరాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ సేవాసమితి, యాదవ సంఘం ఆధ్వర్యంలో బాలరాజు యాదవ్‌ను ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ ఇచ్చిన అవకాశంతో కార్పొరేషన్ చైర్మన్ అయ్యాయని అన్నారు. అర్హులైన ప్రతి యాదవులకు గొర్రెల పంపిణీ జరిగేలా చూస్తానన్నారు. యాదవులు రాజకీయాలకు అతీతంగా ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. భద్రాచలం వచ్చిన తనకు ఘనస్వాగతం పలికిన యాదవ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కా వెంకన్నయాదవ్, కుమ్మరికుంట సాంబశివరావు, జంగిలి సంపత్, బాసిబోయిన గంగరాజు, బాలకృష్ణ, జెట్టి రామకృష్ణ, జక్కుల సందీప్‌యాదవ్, చందు, పండు, రాము, పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనను వెలికితీయాలి

### : విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

చిట్యాల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల దశలో అనేక ఉద్వేగాలు కలిగి ఉంటారని, వాటిని సృజనాత్మక శక్తులుగా మలచి వెలికితీయాల్సింది ఉపాధ్యాయులేనని తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ తెలంగాణ భాష సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆదివారం రాత్రి నిర్వహించిన తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనానికి ఆమె విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 11న మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కథా రచన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో విద్యార్థులు రాసిన ఉత్తమ కథలను బాలల కథల బండి అనే కథా సంకలన పుస్తకాన్ని ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కెవి రమణాచారి, సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ జె. చెన్నయ్య, బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులను




ప్రోత్సహిస్తూ రచనలు చేయించడం, పుస్తక రూపంలో తీసుకురావడం ప్రశంసనీయమ ఆ పుస్తక సంపాదకులు పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాగర్ల సత్తయ్య, ఉప్పల పద్మ, డాక్టర్ మండల స్వామి, శీల అవిలేను, మొంతబోయిన సైదులు, మధు తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ మాతృమూర్తికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి తుమ్మల

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం నందు బిఆర్ఎస్ ఫార్టీ నాయకులు ఇరవెండి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృ మాతృమూర్తి రజనీకుమారి మరణించారన్న విషయం తెలియగానే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంశీకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పిచారు. తుమ్మల వెంట మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, స్థానిక సర్పంచ్ కొర్సు లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



# నేడు వామనావతారము

### -నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన భద్రాద్రి రాముడు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీస్వామి వారు వైకుంఠ ఏకాదశిఅధ్యయనోత్సవాలను పురస్కరించుకుని దశవతారాలలో భాగంగా నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం అర్చకులు, అధికారులు ఉదయాన్నే మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ నరసింహావతారంలో ఉన్న శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణం జరిగే మిథిలాస్టేడియంకు తీసుకుని వచ్చారు. నరసింహావతారంలో ఉన్న భద్రాద్రి రాముడిని భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులారా వీక్షించారు. మహారాజభోగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి సేవ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా



మధ్యాహ్నం హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. మంగళవారం స్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

-నేడు వామనావతారము

వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల సందర్భంగా నేడు మంగళవారం భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవతల సర్వసంపదలను తన స్వాదీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులను దానంగా స్వీకరించి మూడు లోకాలను కొలిచి, బలి యొక్క అహాన్ని అణిచి అనుగ్రహించాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలుగుతాయని వేదపండితుల ఉవాఛ.



## హెలీపాడు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఈనెల 28వ రాష్ట్రపతి ద్రైపదిముర్ము భద్రాచలం పర్యటన పురస్కరించుకుని బూర్గంపహాడ్ మండలంలోని, సారపాక బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం వాయుసేన సిబ్బంది హెలికాప్టర్ ట్రయల్ నిర్వహించారని, ట్రయల్ రన్ నిర్వహణలో చేసిన సలహాలు, సూచనలను ప్రకారం మంగళవారం వరకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. మైదానం ఆసాంతం వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని ఆయన పేర్కొన్నారు. హెలికాప్టర్ ల్యాండ్ సమయంలో దుమ్ము లేపకుండా మైదానాన్ని నీటితో తడపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్ట్ పార్టీతోనే బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుంది

*దామరచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త*



దేశంలో బడుగు, బలహీన వర్గాలకు కమ్యూనిస్ ్ట పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శిధీరావత్ లింగానాయక్ అన్నారు. దామర చర్ల మండలకేంద్రంలో సోమవారం 98వ ఆవిర్భావ దినోత్స వాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లా డుతూ స్వాత ంత్ర్య సమరోత్స వం నుండి నిజాంనిరంకుశ పాలనకు ఎదురు నిలిచి నేటి వరకు అనేక ప్రజా సమస ్యలపై పోరాటాలు చేసేది కమూ ్యనిస్ట్‌లే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ సమాఖ్య నాయకురాలు దీరావత్ శాంత, హాతీరామ్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రోశయ్య తదితరులున్నారు.

## అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడేది సిపిఐ



*చింతలపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త*

సమాజంలో పేద ప్రజలకు జరుగుతున్న అనా ్యయాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో భారత కమ్యూనిస్ ్ట పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపార్టీ పతాకాన్ని నారాయణరెడ్డి ఆవిష్కరణ చేశారు. పార్టీ ఆవిర్భవించిన దినం నుండి నేటి వరకు కూడా పేద ప్రజల కోసమే పోరాడుతుందన్నారు. దేశంలో రాజా ్యం గాన్ని కాపాడేందుకు, ప్రజల మధ్య లౌకికవాదాన్ని పెంచేందుకు సిపిఐ పార్టీ అహర్నిశలు పోరాడుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింత్రియాల రవి,గ్రా మ కార్యదర్శి అంకరాజు, నాయకులు వీరబాబు, మంగయ ్య, సీతమ్మ, శ్రీను, బ్రహ్మం, రామారావు తదితరులు పాల్గొనా ్నరు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూ ర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ మృతికి సిపిఎం నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, రైతు సహకార సంఘం మాజీ అధ్యక్షులు బూరుగు నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు సోమవారం మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి అనుచరుడిగా, రైతు సహకార సంఘం అధ్యక్షుడిగా, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన నారాయణ మృతి గ్రామానికి, పార్టీకి తీరని లోటని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు పామనగుల్ల అచ్చాలు, రాచమల్ల



రామచంద్రం, శీలా రాజయ్య, రాచకొండ శ్యామ్‌సుందర్, బూరుగు శ్రీను, విజయ్‌కుమార్, యాదయ్య, చింతపల్లి కిష్టయ్య, మంజుల, పర్నె శ్రీలత, గోపి తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన తాటికొండ రామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం రాత్రి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బెల్లపు కిషన్ గత కొద్ది రోజులుగా గుండె సంబంధిత సమస్యతో భాదపడుతుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ మెరుగైన చికిత్స



చేయించుకోవాలని సూచించారు. వైద్య ఖర్చుల నిమిత్తం భాదితునికి రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట సింగిల్‌విండో మాజీ చైర్మన్ నరేష్ యాదవ్, నాయకులు బెల్లి సైదులు యాదవ్, బీమయ్య, గోపాల్, కృష్ణారెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే వేముల నివాళి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని సుధాకర్‌స్వామి తండ్రి రూపని ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం రాత్రి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్యయాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, జిల్లా నాయకులు అంతటి నర్సి ంహ, ఆలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, నాయకులు దేశబోయిన మల్లేష్, అంశాల సత్యనారాయణ, కంచుకొమ్ముల శ్రీనివాస్, కూరాకుల సురేష్, సుర్కంటి శంకర్‌రెడ్డి, ఆరూరి పాండు, ఉంగరాల పటేల్, నాతి మల్లేష్, దాసరి రాజు, చిరగోని శ్రీశైలం, తాటికొండ సైదులు తదితరులు ఉన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బెడ్‌షీట్‌లు పంపిణీ

*నడిగూడెం, డిసెంబర్ 26 ప్రభాతవార్త*




మండలంలోని బృందావనపురం గ్రామంలో జెఎస్ లైఫ్ అంబులెన్స్ సర్వీసెస్ సహకారంతో డివైఎఫ్ఐ ఆధ ్వర్యంలో సోమవారం వృద్దులు, వితంతువులకు బెడ్‌షీట్‌లను పంపిణీ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ బెడ్‌షీట్‌లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. క్రీస్తు భోదనలతో ప్రపంచ వ్యాప్తంగా శాంతి, ప్రేమ, సమానత్వంను ప్రజలకు చేరవేసి ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందించారన్నారు. బెడ్‌షీట్‌లను పంపిణీ చేయడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ బాలసుబ్రహ్మణ్యం, సంఘ నాయకులు యల్లయ్య, ఉపసర్పంచ్ కంభంపాటి వెంకన్న, వేలాద్రి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చర్చికు మైక్ బహుకరణ

*మునగాల, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నర్సి ంహాపురం గ్రామంలో ఉన్న చర్చికి క్రిస్మస్ పర్వదినం సందర్బంగా గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆ ధ్వర్యంలో గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వీరబోయిన శ్రీను, చెర్వుపల్లి శ్రీలత లింగయ్య, బారి లక్ష్మయ్య, పానుగుల లింగయ్య, చెర్వుపల్లి శ్రీనివాస్‌ల సహకారంతో మైక్‌ను బహుకరించారు. ఈ సందర్బంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీస్తు భోదనలు అనుసరించి మానవులంతా సన్మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు సేవా గుణాలను అలవర్చుకోవాలని, లోకంలో శాంతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ రెమిడాల ప్రకాష్, జేమ్స్, ఇంద్రగంటి శ్రీను, మంద వెంకటేశ్వర్లు, మీసాల రామ్మూర్తి, మీసాల సుజనా, రజిత, మంద వెంకమ్మ, మిరియాల రుక్మిణి పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థులకు అండగా పగడాల ముత్తు

*చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట ్నంకు చెందిన అవ్వారి అమరావతికి ముగ్గురు ఆడ పిల్లలు ఉండటంతో చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా పెద్ద కూతురు కావ్య బిటెక్, శివానీ డిప్లమో, సత్యప్రసన్న 10వ తరగతి చదువు తున్నారు. వీరి కుటుంబ పరిస్థితి ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో ఆడ పిల్లలను చదివించలేక అమరావతి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయం తెలుసుకున్న కనకాల ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు వారిని అక్కున చేర్చుకొని ముగ్గురు ఆడ పిల్లలు చదువుకునేందుకు కనకాల ఫౌండేషన్ ద్వారా రూ.15 వేల ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ శిరీష, కిషన్, ప్రవీణ్‌రెడ్డి, పాపయ్య, లక్ష్మణ్, శివలింగం, సైదులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మృతి





*చౌటుప్పల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని బంగారిగడ్డ ప్రాంతంలోని సహకార సంఘం వెనుక భాగంలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ పర్శగోని భిక్షపతి(40) గత రెండు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందాడు. సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి దుర్వాసన వస్తున్న విషయాన్ని గమనించిన ఇరుగుపొరుగు వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి వచ్చిన పోలీసులు సంఘటన వివరాలను సమీక్షించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంస్థాన్‌నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన పర్శగోని జంగయ్య కుమారుడు భిక్షపతి గత నాలుగు నెలల నుంచి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ చౌటుప్పల్‌లో అద్దెకు ఇంటిని తీసుకుని నివాసం ఉంటున్నాడు. కాగా భిక్షపతి మృతికి అక్రమ సంబంధమే కారణమయి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## వడ్డేపల్లి ఎస్ఆర్ ఎడ్యూకేషన్లో స్కాలర్‌షిప్ టెస్ట్

*వరంగల్ ప్రబాతవార్త డిసెంబర్ 26:*

వడ్డేపల్లి ఎస్ఆర్ ఎడ్యూకేషన్ ఫోకస్ బ్లాక్ విధ్యార్థిని విధ్యార్థులకు మెరిటన స్కాలర్ షిపన టెస్ట్ కళాశాల ప్రదానోపాద్యాయులు రమణా రెడ్డి, రాజి రెడ్డి అధ్యాపకుల ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రదానోపాద్యాయులు మాట్లాడుతూ ఈ టెస్ట్‌ల్లో కాజీపేట, హన్మకొండ, వరంగల్ జిల్లల్లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోని పదవ తరగతి చదువుకునే విధ్యార్థిని విధ్యార్థులకు దేశ వ్యాప్తంగా జెఈఈ, మేయిన్స్ అడ్వాన్స్ పైనా అవగాహన పెరగుతుందని అన్నారు. ఈ పరీక్షలకు దాదాపు 500 వందల మంది విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారని, మెరిట్ విధ్యార్తులకు స్కాలర్ షిప్ అందించ బడుతుందని తెలిపారు. పదవ తరగతి అనంతరం విధ్యార్థిని విధ్యార్థులకు భవిష్యత్తు ప్రణాలికలు తెలియజేశారు.

## మెడికల్ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డిప్యూటీ మేయర్

*ఖిలావరంగల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 36వ డివిజన్ చింతల్‌లో డాక్టర్ దిడ్డి సురేష్ నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ స్టోర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మెంబర్స్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 98వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

### - జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

*చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*

పోరాటాలకు నిలువుటద్దమైన భారత కమ్యూనిస్ట్‌పార్టీ 98వ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంతోపాటు మాల్ వెంకటేశ్వరనగర్, గొడకొండ్ల, పొలేపల్లి రాంనగర్, కుర్మేడ్, వింజమూరు తదితర గ్రామాల లో జెండాలను ఆవిష ్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఏర్పడి 75 సంవత్సరాలు కా వస్తున్నా ఎంతో మంది నిరుపేదలు కూడు, గూడు లేక దుర్భరమైన ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన ప్రభుత ్వం నేటి వరకు డిండి, నక ్కలగండిలాంటి ప్రాజెక్ట్‌లు పూర్తి చేయకపోవడం బాధా కరమన్నారు. రాబోవుకాలంలో సిపిఐ పార్టీ తరపున ప్రజా సమస్యలకు ముందుండి పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు పాండు



రంగారావు, సిపిఐ మండల సహాయ కార్య దర్శి రాధాకృష్ణ, పల్లపు లక్ష్మయ్య, ఏఐటియుసి నాయకులు మల్లోజు శేఖరాచారి, గుండ్లపల్లి రాములు, శంషుద్దీన్, వట్టికోట శ్రీకాంత్, నర్సింహ, వేముల బుచ్చయ్య, జోగు శ్రీరాములు, వెంకటయ్య, పుల్లయ్య, వెంకటేష్,కృ ష్ణయ్య, సైదులు, శంకర్, పరుశురాములు, పెద్దయ్య, ఎల్లయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

*చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*



ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలను వేలాదిగా సిపిఐఎం కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సోమవారం మాల్ వెంకటేశ్వరనగర్‌లో సిపిఐఎం డివిజన్ కార్యదర్శిగు దుగుంట్ల రాములు బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టేందుకు డిసెంబర్ 29 నుండి 31 వరకు ఛలో ఖ మ్మం బహిరంగ సభను విజయంతం చేయాలన్నారు. ఈ మహాసభకు 1000 మంది ప్రతినిధులుఈ సభకు హా జరువుతున్నారన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే ంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవ సాయ రంగానికి తగిన స్థానం కల్పించకుండా కార్పోరేట్ వ్యవ సాయాలకు మద్దతు పలు కుతుందన్నారు. సన్న, చిన్నకారు రైతులు కేంద్రంపై పోరాటాలు నిర్వహించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు పండిన పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్రంలో పోడు రైతులకు భూమి హక్కు పత్రాలు ఇప్పించడలో తాత్సా రం చేస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దాపురం గ్రామంలో ఆర్థిక సహాయం అందజేస్తున్న పగడాల ముత్తు

*చింతపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*

నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన వట్టికోట సైదులు కొంతకాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకొని శ్రీపగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీపగడాల ముత్తు బా ధిత కుటుంబానికి ఫౌండేషన్ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని వట్టికోట సైదులు తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ముత్తు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరుపేదలు ఏదో ఒక సమస ్యతో ఇబ్బ ందులు ఎదుర్కొం టున్నారని, అలాంటి వారికి మా ఫౌండేషన్ సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయం



అందజేసిన పగడాల ముత్తుకు సైదులు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌ ండేషన్ వైస్ చైర్మన్ శిరీష, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, మొగిలి కిషన్, జాల గణేష్, శివలింగం, సైదులు, కొండయ్య తదితరులున్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు

*చౌటుప్పల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాల ధ్వంద విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన ఉద్యమాలను నిర్వహిస్తున్న ఘనత సిపిఐ పార్టీదేనని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా సంక్షేమాలకై ఉద్యమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, రహమాన్, బద్దుల సుదాకర్ యాదవ్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీళ్ల భిక్షపతి, వెంకటేశం, నర్సింహా, మంకులు, యాదయ్య, శ్రీను, యాదయ్య తదితరులున్నారు.

**ఏఐటియుసి జెండా కార్మికులకు అండ..**

ఏఐటియుసి జెండా కార్మికులకు అండగా ఉంటుందని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి



శంకర్, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు అన్నారు. సివిల్ సప్లై గోదాం వద్ద ఏఐటియుసి జంఎడాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరి రాములు, బద్దుల సుదాకర్ యాదవ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, హామాలీలు బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ, టి. రాములు, దాసరి యాదయ్య తదితరులున్నారు.

# కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలి

**మునగాల, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

కేసులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బ ంది పనితీరు, స్టేషన్ డైరీ, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులు కేసులు పెండింగ్‌లో లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. మండల పరిధిలో తరుచుగా నమోదువుతున్న నేరాలు, కేసులు స్థితిగతులు, ఫిర్యాదుల తీరుతెన్నులను పరిశీలించారు. పోలీస్ విధులు, ఫంక్షనల్ వర్టికల్ విభాగాలను సమర్థవంతంగా నిర్వహించడం వలన పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందుతాయన్నారు. కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను తరుచుగా సందర్శిస్తూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన వెంట డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్, ఐటి కోర్ ఎస్ఐలు రవీందర్, సత్యనారాయణ, డిసిఆర్‌బి సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ మేధావుల సన్మాన సభను విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవం, అభివృద్ధి, ఎస్సీ వర్గీకరణ కొరకు కృషి చేస్తున్న మాదిగ మేధావులకు జనవరి 22న నిర్వహించే సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ, మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో జనవరి 22న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ, మాదిగ ఉపకులాల మేధావులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘాలకు, పార్టీలకతీతంగా మాదిగ జాతి ఐక్యత కోసం, అభివృద్ధి కోసం, రాజ్యాధికారం కోసం కృషి చేసే ప్రతి ఒక్కరు ఈ



కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెపంగు రమేష్, మధు, చింతా వినయ్, చంటి పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి

**కోదాడ రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

వంగవీటి రంగా 34వ వర్ధంతిని సోమవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో తెలంగాణ బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు దేశినేని రాజశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండె చప్పుడు వంగవీటి రంగా అని కొనియాడారు. ఆయన మన మధ్య లేకపోయినా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారన్నారు. కులమతాలకతీతంగా తెలుగు రాష్ట్రాలలో అందరూ రంగా వర్ధంతి ఘనంగా నిర్వహిస్తున్నారని, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి రంగా ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఉపేందర్,



బత్తుల కోటి, బొప్పిడి సాగర్ నాయుడు, తిరుమలశెట్టి నర్సింహరావు, తోట కమలాకర్, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

**కోదాడ రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని దొరకుంట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పాశం రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిత్రులంతా కలిసి కుటుంబ భరోసా ద్వారా రూ. 1.40 లక్షలు కలిపి రూ. 5.80 లక్షలు ఆర్థిక సహాయం చెక్కును సోమవారం ఎంపిపి చింత కవితా రాధారెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి కవితారెడ్డి రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిత్రుని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండకూడదని సాటి మిత్రునికి అండగా నిలవాలని స్నేహితుని కుటుంబానికి భరోసా కల్పించి ఆదుకోవాలన్న ఆలోచన రావడం, ఆచరణలో పెట్టడం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో



అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, జిల్లా అధ్యక్షుడు కుక్కుట్ల లాలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు యాదగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మల వెంకన్న, రామకృష్ణారెడ్డి, రవి, గోపి, కొండ్రు నరేష్, నాగరాజు, చందర్‌రావు, వెంకటేశ్వర్లు, రవికుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

**నడిగూడెం, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈ నెల 29న ఖమ్మంలో జరిగే రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని వేణుగోపాలపురం, కేశవాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పనులు లేక కూలీలు వలస పోతున్నారన్నారు. ఉపాధి కూలీల పనిదినాలను 200 రోజులకు పెంచాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర మహాసభలకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, తిరపయ్య, పిచ్చయ్య, రాంబాబు, ముత్తయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

**అనంతగిరి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన అనంతగిరితో పాటు మండల పరిధిలోని వాయిలసింగారం, అమీనాబాద్, శాంతినగర్, గోండ్రియాల, వసంతాపురం తదితర గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. జనవరి 14వ తేదీన గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి.

## బహుజన నాయకులపై దాడులు అప్రజాస్వామికం

**కోదాడ టౌన్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అరాచకాలు మితిమీరిపోయాయని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదిరెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నాడని, ప్రజలతో కలిసి తిరుగుతూ ప్రజల్లో ఆదరాభిమానాలు పొందుతున్న బహుజన నాయకులపై తన అనుచరులతో దాడులు చేయిస్తున్నాడన్నారు. గతంలో కూడా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘుపై కూడా భౌతిక దాడులు చేయించాడన్నారు. ఫౌండేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేస్తున్న రఘుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దాడులకు పాల్పడడం, వాహనాలను ధ్వంసం చేయడమే కాకుండా బాధితులు ఫిర్యాదు చేయడానికి వెళ్తే తిరిగి వారి మీదే కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. బహుజన నాయకులు అధికార పార్టీ నాయకుల అక్రమాలు, ఆగడాలపై ఎదురుతిరిగి పోరాటాలకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాడాలన్నారు.

## ప్రజా పోరాటాలకు నాంది సిపిఐ

**మునగాల, డిసెంబర్ 26 (ప్రభాతవార్త)**



సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనంలో సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలని, అణగారిన వర్గాల ప్రజల పక్షంగా నిలబడి అనేక పోరాటాలకు నాంది పలికిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. భూ పోరాటాలతో లక్షలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి లాక్కుని పేదలకు పంచిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సీతారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు నాంది సిపిఐ

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరి త్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలని, అణగారిన వర్గాల ప్రజల పక్షంగా నిలబడి అనేక పోరాటాలకు నాంది పలికిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. భూ పోరాటాలతో లక్షలాది



ఎకరాల భూమిని భూస్వాముల నుండి లాక్కుని పేదలకు పంచిందన్నారు. సామాజిక, ఆర్థిక అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టి 98 వసంతాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరింత బలమైన ఉద్యమాలు నిర్మించాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ అనేక త్యాగాలతో, ప్రజా ఉద్యమాలతో మమేకమై భూసంస్కరణలు, రాజభరణాల రద్దుతో పాటు దేశంలో వచ్చిన అనేక చట్టాలకు మూలం భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహ, గురిజ రామచంద్రం, టి. వెంకటేశ్వర్లు, రమ. గాదెపాక రమేష్, లెనిన్, బరిగల వెంకటేష్, విఘ్నేష్, వెంకట్రావ్, జామీర్, సూర్య, పద్మ, మదార్, యూసుఫ్, ముత్యాలు, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కమలమ్మ మరణం తీరని లోటు

## కమలమ్మ పార్థీవదేహం మెడికల్ కాలేజికి అప్పగింత

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ(95) ఆదివారం రాత్రి మండల పరిధిలోని బాదగూడెంలో అమె స్వగృహంలో మృతి చెందారు. ఆమె మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. రాచకొండ ప్రాంతంలో నాటి పోరాట యోధులు గుత్తా సీతారాంరెడ్డి, కాచం కృష్ణమూర్తి నాయకత్వంలో పనిచేశారన్నారు. రజాకార్లు జరిపిన కాల్పుల్లో కామ్రేడ్ గుత్తా సీతారాంరెడ్డి మృతి చెందగా ఆమె తీవ్రంగా గాయపడడంతో చనిపోయిందని భావించిన రజాకార్లు వెళ్లిపోయారన్నారు. నాటి



నుండి నేటి వరకు ఆమె కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆమె మృతదేహాన్ని కూడా నల్లగొండ జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు అందించాలని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు ఆచరించడం అభినందనీయమన్నారు. ఆమె స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలు చేయాలని చేయాలని పిలుపునిచ్చారు. ఐఎంఎ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏసిహెచ్ పుల్లారావు మాట్లాడుతూ ఇప్పటికే సిపిఎం, ఎంవిఎన్ ట్రస్టు ఆధ్వర్యంలో నాలుగు పార్థీవదేహాలను కళాశాలకు అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. వైద్య పరిశోధనల కోసం మరిన్ని మృతదేహాలు అవసరమన్నారు. పార్థీవదేహాలతో పాటు అవయవదానాలు కూడా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, ఎండి సలీం, ప్రభావతి, నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నారాయణరెడ్డి, బొల్లు వసంతకుమార్, భూతం అరుణ, దండంపల్లి సరోజ, కుంభం కృష్ణారెడ్డి, వంగర సత్తయ్య, పిన్నపరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రాపోలు చంద్రయ్య, కమలమ్మ కుమారుడు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింగారం హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*మునుగోడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని సింగారం గ్రామంలోని హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఫాస్టర్లు పిఆర్ డేవిడ్, సుందర్, రాజేందర్‌గౌడ్, విజయ్‌ప్రసాద్, క్రైస్తవులు, వివిధ పార్టీల నేతలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. పాస్టర్



రాజేందర్‌గౌడ్ క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. పల్లె రవికుమార్ మాట్లాడుతూ మనిషి రూపంలో ఈ లోకానికి వచ్చిన యేసుక్రీస్తు ప్రేమను పంచాడన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, జాలి గుణాలతో జీవించాలన్నారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ క్రీస్తు భోదనలు, ఆయన చూపిన మార్గం ఎంతో గొప్పవని చెబుతూ ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తీర్పరి వెంకటేశ్వర్లు, ఈదులకంటి కైలాస్, మాజీ సర్పంచ్‌లు ఉప్పునూతల రమేష్, జిల్ల వెంకటేశం, ఉపసర్పంచ్ వట్టి వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగం రాములు, కుంభం భూపాల్‌రెడ్డి, కట్టుముళ్ల నారాయణరెడ్డి, కుంభం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి కెసిఆర్ అవసరం

*శాలిగౌరారం, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తున్న సిఎం కెసిఆర్ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఇటుకలపాడు గ్రామానికి చెందిన 70 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో బిజెపి నాయకులు, ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే వారిపై సిబిఐ, ఈడీలను ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, అక్కెనపల్లి



శ్రీరాములు, శ్రీను, చిమట సైదులు, శేషరాజుపల్లి వెంకన్న, సుల్తాన్ మల్లయ్య, అంబటి రమేష్, గోపాని జయరాజు, రేఖల వసంతరావు, సంద సురేష్, నాగరాజు, రేఖల సాయిలు, గాజుల వెంకట్రాములు, స్వామిదాస్, చింతల శ్రీనివాస్, రేఖల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు వద్ద మున్సిపల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



*నల్లగొండ టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ డంపింగ్ యార్డు వద్ద సోమవారం మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. చెత్తను తరలించే ట్రాక్టర్లను పరిశీలించి చెత్తను తరలించే క్రమంలో పట్టణవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెత్త ట్రాక్టర్లపై పట్టాలు కప్పుకోవాలని సూచించారు. అదే విధంగా వ్యర్థాల ద్వారా తయారీ అవుతున్న వర్మి కంపోస్టు తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పట్టణంలో పెరుగుతున్న కుక్కల సంఖ్యను నియంత్రించడానికి డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన యానిమల్ ఫ్యామిలీ ప్లానింగ్ సెంటర్‌ను కూడా పరిశీలించారు. రాత్రి సమయంలో రోడ్ల మీద తిరుగుతున్న కుక్కలను ప్రత్యేక డ్రైవ్ చేసి పట్టుకుని యానిమల్ ప్లానింగ్ సెంటర్‌కు తరలించాలని సూచించారు.

# పీడిత ప్రజల ఉద్యమాలకు అడ్డా సిపిఐ




*మునుగోడు, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

భూస్వామ్య దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా, అణగారిన ప్రజల పక్షంగా నిలబడి పోరాడుతున్నది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడులో రెడ్‌షర్ట్సుతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తులమనే ముసుగులో పాలన సాగిస్తున్న బిజెపి దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో పెట్టి దేశంలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, పేదరికం పెంచి పోషిస్తున్నాయన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మతవిద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టి బిజెపి దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పోరాడాలన్నారు. కిష్టాపురంలో ఏర్పాటు అవుతున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి. రామచంద్రన్, బి. నర్సింహ, చాపల శ్రీను, చలపతి, లాలు, గోస్కొండ లింగయ్య, బండమీది యాదయ్య, మాదగోని సత్తమ్మ, కైలాస్, పాండు, వనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు




*నాంపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలని, అణగారిన వర్గాల ప్రజల పక్షంగా నిలబడి అనేక పోరాటాలకు నాంది పలికిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. భూ పోరాటాలతో లక్షలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి లాక్కుని పేదలకు పంచిందన్నారు. సామాజిక, ఆర్థిక అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టి 98 వసంతాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జగన్, సుదనబోయిన రమేష్, ఊరుపక్క వెంకటయ్య, నేతాల రాజు, గిరి స్వామి, కోరే సత్తయ్య, దండిగ వెంకటయ్య, పల్లె సైదులు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన తొలి సాయుధ పోరాటం చేసిన ఖ్యాతి సిపిఐది

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*




దేశంలో కమూ ్యనిజం ఆవిర్భావం సమానత్వానికి నాంది పలికిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశే ఖర్ అన్నారు. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జెండాను ఆవిష్కరించిన అనంతరం గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో పేదల పక్షాన తొలి సాయుధ పోరాటం చేసిన ఖ్యాతి సిపిఐకి దక్కుతుందన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటి వరకు 98సంవత్సరాల కాలంలో బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడింది సిపిఐనే అని తెలిపారు. స్వాతంత్రో ద్యంలో కీలకపాత్ర పోషించింది సిపిఐ అని గుర్తు చేశారు. దేశ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ఘనత సిపిఐ నాయకులు రావి నారాయణరెడ్డికే దక్కిందన్నారు. సమాజంలో అసమానతలు పోగొట్టే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ ది అనా ్నరు. రైతు సమస్యలపై నిరంతరం పోరాడేది సిపిఐ అన్నారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అధ్యక్షతన సన్మానించారు. అనంతరం పలువురు సిపిఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, మామిడి వెంకట్వేర్లు, కెవిఎన్.మూర్తి, పోకల వెంకటేశ్వర్లు, ఉస్తేల నారాయణరెడ్డి, ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాస్, జడ శ్రీనివాస్, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, దొంతగాని సత్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, జడ వెంకన్న, జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, అమరారపు పున్నయ్య, చెన్నగాని సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 29న ఖమ్మంలో బహిరంగ సభ

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభల సందర ్భంగా ఈనెల 29న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను కోరారు. సోమవారం నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని అరబండి కారా ్యలయంలో పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వ్యవసాయ కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. యాంత్రికయుగంలో వ ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లనున్నరు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రినాగేశ్వరరావు, నాయ కులు భిక్షం, అరబండి ప్రసాదరావు, బత్తిని సుధాకర్, కుక్కడపు సీతారాములు, శ్రీను, వెంకన్న, ముత్తయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న దివ్యాంగుల బస్‌పాస్ మేళా

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు మిరా ్యలగూడ డిపో మేనేజర్ బి.పాల్ సోమవారం తెలిపారు. బస్‌పాస్ కావలసిన వారు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో పాటు రెండు పాస్‌ఫోటోలు తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*




సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగాసిపిఐ జెండా ఆవిష్కరించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు మా ట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస ్యలపై వారిని చైతన్య పరిచి ఉద్యమ చరిత్రగల పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో మొట్ట మొదటి విద్యార్థి యువజన సంఘాలు, మహిళ సంఘం, కారి ్మక సంఘాన్ని ఏరా ్పటు చేసి కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలను సాధించిన ఘన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీదని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరిచి నాలుగు కార్మిక కోడ్‌లను తయారు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ పట్టణ, మండల కార్య దర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి, ఎల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సీపిఐ నాయకులు అంబటి భిక్షం, గైగుల శ్రీరాములు, సోమగాని వెంకటేశ్వర్లు, కొండ అంజయ్య, ఎల్లబోయిన వెంకన్న, రేఖ, ఉపేందర్, ఎస్‌కె.ఖాదర్, రామాచారి, అయిలబాయమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

*మేళ్ళచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మ హన్యాస పూర్వక రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, విశేష అర్చనలు,గు డిసేవలు, అన్నప్రసాద వితరణతోపాటు పలు కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా పంచామృతాభిషేకములు, పల్లకీసేవలు, హారతు లు, భజనలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జు ల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరి నాధుని నర్సింహాచార్యు లు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*తిరుమలగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సోమవారం సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ ఎల్లెంల యాదగిరి జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు నిర్వహించారు. 98 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని, బ్రిటిష్ సామ్రాజా ్యనికి వ్యతిరేకంగా పోరాడినపార్టీ అన్నారు. నిజాం నవాబు పాల నలో దొరల, భూ సా ్వములకు, జమీందారీ, పెత్తందార్ల వెట్టిచాకిరీ, బానిసత్వం విముక్తి కోసం పోరాడిన పార్టీ అని అన్నారు. అసువులు బాసిన అమరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వా సిరెడ్డి సోమిరెడ్డి, ఎండి.ఇక్బాల్, ఎర్రగట్టు రాజాలు, అశోక్, వెంకన్న, శ్రీకాంత్, కొమరెల్లి, ఉప్పలయ్య, ఎస్‌కె. బాషద్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

*దామరచర్ల డిసెంబర్ 26 ప్రభాతవార్త*



ఉమ్మడి ఆ ంధ్రప్రదేశ్‌లో పేరు మోసిన కాంగ్రెస్ నాయకుడు వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతిని మండలకేంద్రమైన దామరచర్లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కొండా రపు నాగేశ్వరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకోసం నిరంతరం శ్రమించిన రంగా వ్యక్తిత్వం ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయ సాధనలో ముందుకుపోతామన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండారపు వీరసైదులు, బాల సత్యనారాయణ, వనపురపు కిష్టయ్య, కొండారపు శ్రీనివాస్, అజ్మీరా మాలు, బాలా శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

*చింతలపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త*



టిబి వ్యాధి పట్ల ప్రతి ఒక ్కరు అప్రమత్తంగా ఉండాలని టిబి సూపర్‌వైజర్ బందెల రాములు అన్నారు. సోమవారం మండలపరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి ఉన్నట్లుగా అనుమానితులను ఎవరినైనా గుర్తించినట్లయితే వారి తెమడను కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి పరీక్షల నిమిత్తం పంపుతామన్నారు. ఒకవేళ వా ్యధి నిర్ధారణ అయినట్లయితే వారికి ఆరు నెలలపాటు మం దులు అందించి పోషకాహార నిమిత్తం ప్రతి నెల రూ.500 ప్రభుత్వ సహాయం అందిస్తామన్నారు. టిబి నివారణ కు గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 2025 నాటికి టిబి అంతం కావాలనే ఉద్ధేశ్యంతో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం సుజాత, ఆశా కార్యకర్త శంకుతల, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

## దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

<u>డిండి, డిసెంబర్ 26 ప్రభాతవార్త</u>

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసనసబ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం డిండి ప్రాజెక్టులో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఉచిత చేపలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రబుత్వం కృషి చేస్తుందన్నారు. కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రబుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది అని,అందులో భాగంగానే మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46 వేల చెరువులు, రిజర్వాయర్లల్లో ఉచిత చేప పిల్లలను వదులుతున్నట్టు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో కోటి ఉచిత చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు.పెరిగిన చేపలను అమ్ముకునేందుకు సబ్సిడీపై లగేజీ అటోలు, మోపెడ్ బైక్‌లు, పరికరాలు కూడా ప్రబుత్వం అందజేస్తుంది అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వందశాతం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన స్పష్టం చేశారు.చేపల పెంపకం కోసం సీడ్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా ప్రబుత్వం కృషి చేస్తుందన్నారు. చేప పిల్లలను వందశాతం సబ్సిడీతో చెరువులు, కుంటల్లో వదిలేందుకు ప్రబుత్వం చర్యలు తీసుకుంటుంది అని అన్నారు.రైతు బంధు,రైతు బీమా దేశానికి ఆదర్శమఅన్నారు. అబి .వృద్ధిలో, సంక్షేమంలో టిఆర్ఎస్ ప్రబుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.పేదింటి ఆ డ పడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు,వృద్ధులకు తదితరులకు 2016, వికలాంగులకు 3016 పింఛన్లు ఇస్తూ ఆత్మవిశ్వాసం నింపాడం జరిగిందన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎఫ్డిఓ మారయ్య ఎంపిపి మాధవరం సునీ తజనార్ధన్‌రావు, వైస్ ఎంపీపీ పుల్లమ్మ రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెం కటే శ్వర్‌రావు,పేర్వాల జంగారెడ్డి,స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, అవిరినేని గోపాల్ రావు,రాఘవ చారి,ఎంపీటీసీలు ఏటి రాధికా కృష్ణ వెంకటయ్య, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న కలిమ్,తిరపతయ్య, శ్రీనివాస్ గౌడ్, గిరమోని శ్రీను పాల్గొన్నారు.



# తెలంగాణ ఆడపడుచులకు పెద్దన్నగా సిఎం కేసీఆర్

<u>డిండి , డిసెంబర్ 26 ప్రభాతవార్త</u>

తెలంగాణ ఆడపడుచులకు ఒక ఇంటి పెద్దగా,పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం డిండి తహసీల్దార్ కార్యాలయంలో 53మందికి రూ.53లక్షల ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు చెక్కులను,చీరలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పేద ప్రజలకు వరమన్నారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు.పేద ఇంటి ఆడపడుచులకు ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకం ద్వార రూ.1,00116 ఇవ్వడం జరుగుతుంది అన్నారు.టీఆర్ఎస్ ప్రబుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది అని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంతో పెదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్దిక సహాయం అందిస్తుందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రబుత్వం పెద్ద పీట వేస్తుంది అని అన్నారు.రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రబుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల కోసం ప్రబుత్వంకొత్త కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు.ప్రబుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు.మహిళల రక్షణ కోసము షి టీమ్ గర్భిని స్త్రి, చిన్నారుల ఆరోగ్య కోసము ఆరోగ్య లక్ష్మి పథకంబాలింతల చిన్నారుల కోసము కేసిఆర్ కీట్స్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారు అని అయన గుర్తు చేశారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రబుత్వం అనేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రైతులు వ్యసాయం చేయాలని,ఇబ్బంది పడొద్దని



ఎకరానికి రూ.10వేలు ఇస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్‌రావు, వైస్ ఎంపీపీ పుల్లమ్మ, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పేర్వాల జంగారెడ్డి,స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న,ఎంపీటీసీలు ఏటి రాధికకృష్ణ, బుషిపాక వెంకటయ్య, అవిరినేని గోపాల్‌రావు,మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, రాఘవాచారి కలిమ్,తిరపతయ్య, శ్రీనివాస్‌గౌడ్, తాసిల్దార్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలి

<u>చిట్యాల రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త</u>

దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలని, పేదల పక్షాన నిలబడి అనేక పోరాటాలకు నాంది పలికిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కిందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం అన్నారు. సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా పార్టీ జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో రైతాంగ పోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందని తెలిపారు. అనేక త్యాగాలు ప్రజా ఉద్యమాలతో మమేకమై భూ సంస్కరణ, రాజభరణాలు రద్దుతో పాటు దేశంలో వచ్చిన అనేక చట్టాలకు మూలం భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య, బొడిగె బక్కశెట్టి, బొడిగె న్నమల్లయ్య, గరిషె శంకరయ్య, శాంతి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, నాయకులు ఏర్పుల రాములు, బుస్సు శంకర్, రత్నం లింగస్వామి, సీమ అంజయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, జిల్లా లింగస్వామి, సీమ వెంకటేశం, సగ్గాల అశోక్, రెడపాక లింగస్వామి, శేఖర్ పాల్గొన్నారు.



## గోదావరి జలాలు విడుదల

<u>తిరుమలగిరి డిసెంబర్ 26 ప్రభాతవార్త</u>

సూర్యపేట జిల్లాకు ఎస్ఆర్ఎస్పీ కాలువ ద్వారా గోదావరి జలాలను జనగామ జిల్లా కొడకండ్ల మండలం బయ్యన్నవాగు నుండి సోమవారం నీటి పారుదలశాఖ అధికారులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఈ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్పీ ప్రధాన కాలువ ద్వారా 530 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. వారబందీ ద్వారా నీటి విడుదల చేస్తున్నట్లు ఏప్రిల్ వరకు నీటి విడుదల సా గు తు ందని, ఎస్ఆర్ఎస్పీకాలువకు గండ్లు పెడితే చట ్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదలశాఖ అధికారులు ఏఈ అమర్, వర్క్ ఇంఛార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

### ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో పలువురి చేరికలు



<u>కట్టంగూర్, డిసెంబర్ 26 ప్రభాతవార్త</u>

పేదల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రానికి శ్రీరామనగర్‌కు వాసులు దాదాపు 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు.ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని, తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులపై పెద్దఎత్తున చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ,ఉప సర్పంచి అంతటి శ్రీను, వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్,నోముల వెంకటేశ్వర్లు, బోల్లేద్దు యాదయ్య,దాసరి ప్రవిణ్, సోషల్ మీడియా ఇంచార్జి గోగు బాలసైదులు పాల్గొన్నారు.

# రైలు పై రాయితో దాడి...!

# పగిలిన ఏసీ కోచ్ విండో గ్లాస్...!

### అపరిచిత వ్యక్తుల సమాచార ఇవ్వాలని ఆర్‌పీఎఫ్ ఎస్ఐ విజ్ఞప్తి.

<u>మిర్యాలగూడ క్రైమ్, డిసెంబర్ 26, ప్రభాతవార్త</u>



మిర్యాలగూడ మీదుగా నడిచే సికింద్రాబాద్గ్‌నర్సాపూర్ రైలు పై అపరిచిత వ్యక్తులు రాయి విసరడంతో ఏసీ కోచ్ విండో గ్లాసు పగిలిందని... ఈ విషయమై కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్సై పవన్ కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం. ఈనెల 17వ తేదీన సికింద్రాబాద్ నర్సాపూర్ రైల్ పై అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో రాయి విసరడంతో ఏసి కోచ్ విండో గ్లాస్ పగిలి ప్రయాణికులు భయబ్రాంతులకు గురయ్యారని చెప్పారు.ఈ తరహా రాళ్ల దాడి ప్రయాణీకులకు, లోకోమోటివ్ స్టాఫ్ గాయపడే చాన్స్ ఉందన్నారు. పట్టాలు తప్పే ప్రమాదం ఉందన్నారు. రైల్వే పట్టాల వెంట అనుమానాస్పదంగా తిరిగే అపరిచిత వ్యక్తుల సమాచారం అందించాలని కోరారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలం

*మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.సాగర్ అన్నారు. సోమవారం సంఘం సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డితో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి విఫలమైందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, రైతు రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేయాలని, పేద రైతులు



వ్యవసాయ కూలీలు,చేతి వృత్తుల వారికి నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. జనవరి 8న హైద్రాబాద్‌లో రైతు, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల అధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనవరి 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడి నాగిరెడ్డి, జిల్లా సహాయకార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి , రాంరెడ్డి, చేపల మారయ్య, వెంకట్‌రెడ్డి, ముత్తిలింగం, శ్రీనివాస్‌రెడ్డి , అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేయాలి



*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 26 ప్రభాతవార్త*

సిపిఐ 98వ అవిర్భావ వేడుకలను మిర్యాలగూడ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాగర్‌రోడ్డులో జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పార్టీ జెండా అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ అవిర్భావించిందని, నాటి నుండి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిందన్నారు. దున్నే వాడికి భూమి నినాదంతో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీదేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని, రాజీలేని పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి సయీద్, బిల్లా కనకయ్య, చంద్రమౌళి, రామలింగం, లింగయ్య, బలరాం, దుర్గమ్మ, షమీం, రాజేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## నాన్‌టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలని మంత్రికి వినతి

*మిర్యాలగూడ అర్బన్,డిసెంబర్ 26 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూలు, టైలు, ఐడికార్డులు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం పట్ల బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డిని హైద్రాబాద్‌లో కలిసి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ సిబ్బంది వేతనాలు నెలకు రూ.20వేలు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, కేజిబివిలలో పనిచేస్తున్న సిబ్బందికి నాన్‌టీచింగ్ సిబ్బందితో సమానంగా వేతనాలు చెల్లించాలని విద్యామంత్రిని కోరినట్లు తెలిపారు.

## రైతు సంక్షేమమే బిఆర్‌ఎస్ ఎజెండా

*మర్రిగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

దేశంలోని రైతుల సంక్షేమమే బిఆర్‌ఎస్ ఎజెండా అని రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ తరహా రైతుబంధు, రైతుభీమా, రైతులకు ఉచిత విద్యుత్ పథకాలను దేశ రైతాంగం కోరుకుంటుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద పంట కల్లాలు, రైతు వేదికలను నిర్మించకుండా కేంద్రం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎం కెసిఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరమన్నారు. డిసెంబర్ 20 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పగడాల యాదయ్య, బండ రమేష్, సిలివేరు చంద్రయ్య, ఎండి గౌస్, పానుగంటి అంజయ్య, కొండాపురం నరేష్, శిరీష, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు రోడ్డు విస్తరణ పనుల్లో ముందస్తు చర్యలు



*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 26 ప్రభాతవార్త*

నల్లగొండ రోడ్డులో అక్రమ నిర్మాణాలను సోమవారం మున్సిపల్, అర్‌అండ్‌బి అధికారుల పర్యవేక్షణలో పోలీసుల సహకారంతో కూల్చివేశారు. గతంలో ఉన్న మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రోడ్డు ఉండాల్సి ఉండగా 4 నుంచి 5 ఫీట్ల వరకు రోడ్డుపైకి వచ్చి చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మొదట అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. మరో నాలుగు రోజుల పాటు నిర్మాణాల కూలిచ్చివేత కొనసాగుతాయని మున్సిపల్ కమీషనర్ రవీంద్రసాగర్ చెప్పారు. కూల్చివేత కార్యక్రమంలో మున్సిపల్ డిఇ విజయలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ అధికారి అకబ్బర్, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు, అర్‌అండ్‌బి ఎఇ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాములు స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్మించాలి

*రామన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త*



సి.పి.యం మండల నాయకుడు పొట్లచెర్వు రాములు ఆశయస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సి.పి.యం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. రాములు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ గ్రామశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్మారకస్థూపం వద్ద సోమవారం పార్టీ నాయకులు నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాల్లో రాములు కృషి అద్వితీయమైనదని, జర్నలిస్టుగా, ప్రజాకళాకారుడిగా, వ్యవసాయ కార్మికసంఘం, రజక వృత్తిదారుల సంఘంలో పలు బాధ్యతలు చేపట్టి పార్టీకి సేవలందించారని గుర్తు చేశారు. రాములు లేకున్నా ఆయన చేసిన పోరాటాల రూపంలో మన ముందున్నారని, యువత ఆయన ఆశయ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు అచ్చాలు, పోలగోని స్వామి, అంతటి సత్తయ్య, కల్లూరి జంగయ్య, దావునూరి ప్రశాంత్, రామచంద్రం పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మర్రిగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి, పీడన లేని సమాజాన్ని నిర్మించాలని, అణగారిన వర్గాల ప్రజల పక్షంగా నిలబడి అనేక పోరాటాలకు నాంది పలికిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. భూ పోరాటాలతో లక్షలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి లాక్కుని పేదలకు పంచిందన్నారు. సామాజిక, ఆర్థిక అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టి 98 వసంతాలు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ జోక్యం లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 26:*

అర్హులైన పేదలకు రాజకీయ జోక్యం లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, దళిత బంధు ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో అటవి భూములను తరతరాల నుంచి సాగు చేఉకుంటున్నా పేదలకు హక్కు కల్పించడంతో పాటు బ్యాంకు రుణాల , రైతు బంధు ఇవ్వాలని అటవి అధికారులు పెడుతున్న ఇబ్బందుల నుంచి కాపాడాలన్నారు. వ్యవసాయ కర్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 29,30,31 తేదీల్లో ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు అంకేపాక సైదులు, అవుతా సైదులు, కందుకూరి కోటేష్, జటావత్ రవినాయక్, వల్లపు వెంకటయ్య, వెంకన్న, రవినాయక్, సురేష్, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలం



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 26:*

ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం గిరిజన ప్రజా సమ్యా అధ్వర్యంలో హాలియాలోని విశ్రాంతి భవనంలో నూతనంగా నియమించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్, రెండోసారి డీసీసీ అద్యక్షులుగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్,త్రిపురారం జెడ్‌పీటీసీ భారతిభాస్కర్‌నాయక్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సపావత్ పాండునాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రమావత్ దినేష్‌నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రమావత్ నాగేందర్‌నాయక్, రమావత్ సర్దార్‌నాయక్, పానుగోతు డాకునాయక్, కృష్ణనాయక్, మేరావత్ మునినాయక్, జటావత్ చందునాయక్, కొర్ర శంకర్‌నాయక్, నాగునాయక్, బాలునాయక్, తూలస్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె-143 జిల్లా ప్రధానకార్యదర్శి అస్లాం నియామకం

*మిర్యాలగూడ రూరల్,డిసెంబర్ 26 ప్రభాతవార్త*



తెలంగాణ యూనియన్‌వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె–హెచ్–143) యూనియన్ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ అస్లాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఉమ్మడి జిల్లా మహాసభలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారుసాగర్, తెంజు రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ సమక్షంలో జిల్లా ప్రధానకార్యదర్శిగా అస్లాంను ప్రకటించారు. అస్లాం జర్నలిస్ట్‌గా 1993 నుండి పనిచేస్తున్నారు. అస్లాంకు జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.